


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 07 మే 2024




# దేశంలో అమృత ఘడియలు సాగుతుంటే... వైసీపీ పాలనలో రాష్ట్రంలో విష ఘడియలు




* ఎటు చూసినా దోపిడీలు, కుంభకోణాలు
* శ్రీ నరేంద్ర మోదీ ముందుండి నడిపితేనే ఈ దోపిడీలు ఆగుతాయి
* వికసిత్ భారత్ కలలో ఐదు కోట్ల ఆంధ్రులు భాగస్వాములవుతాం
* రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వస్తుంది
* వైసీపీ అవినీతి కోటల్ని బద్దలు కొడుతుంది
* రాజమండ్రి ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచార సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారత దేశం మొత్తం అమృత ఘడియలు కొనసాగుతుంటే ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ పాలనలో విష ఘడియలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఎటు చూసినా ఇసుక, మట్టి దోపిడీ, స్కాములే కనిపిస్తున్నాయి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు కూటమిని ముందుండి నడిపిస్తే తప్ప ఈ దోపిడీలు ఆగవు. వికసిత్ భారత్ కలలో ఐదు కోట్ల మంది ఆంధ్రులు నిస్వార్ధంగా మీ వెంట నడుస్తామని చెప్పిన వెంటనే ఆశీస్సులు అందచేసిన శ్రీ మోదీ గారికి యావత్ ఆంధ్ర ప్రజానీకం తరపున నమస్కారాలు. రాష్ట్రంలో విష ఘడియల్ని అమృత ఘడియల వైపు తీసుకువెళ్ళేందుకు సంసిద్ధులయ్యారు' అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలియచేసారు. సోమవారం మధ్యాహ్నం రాజమండ్రిలో నిర్వహించిన ఎన్డీఏ కూటమి బహిరంగ సభలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. "భారత దేశ సమాజానికి అభివృద్ధితో పాటు గుండె ధైర్యం ప్రధాన మంత్రి శ్రీ మోదీ గారు. శత్రు దేశాల మీద పోరాడగలిగే శక్తి, ముందుకొస్తుంటే నిలువరించే శక్తి ఇచ్చారు. కశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం అంటూ ఆర్టికల్ 370ని రద్దు చేసిన బలమైన నాయకులు. దశాబ్ద కాలంలో దేశం వైపు ఒక్క ఉగ్రవాది కన్నెత్తి చూడాలంటే భయపడే పరిస్థితి తీసుకువచ్చారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు యావత్ భారత దేశాన్ని ప్రపంచ చిత్ర పటంలో సగర్వంగా నిలబెట్టిన వ్యక్తి శ్రీ మోదీ గారు. గుంటూరు శేషేంద్ర గారి కవిత చదువుతుంటే నాకు శ్రీ మోదీ గారు గుర్తుకు వస్తారు. శ్రీ మోదీ గారు గొంతెత్తితే ప్రతి భారతీయుడి వెన్ను కదులుతుంది.

*** కేంద్ర పథకాలకు రాష్ట్ర పథకాలుగా ప్రచారం**

సంక్షేమ, అభివృద్ధి, ప్రతి ఒక్కరికి ఉపాధి, పరిశ్రమలు, సాగునీరు, తాగునీరు దేశ ప్రజలకు కేంద్రం సగర్వంగా అందిస్తోంది. ఓ వైపు శ్రీ మోదీ గారు అన్నీ ఇస్తుంటే ప్రధాన మంత్రి గారు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం వైసీపీ పథకాలుగా ప్రచారం చేసుకుంటోంది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని వైఎస్సార్ బీమా పథకంగా మార్చి ప్రీమియం చెల్లించకుండా రైతుల్ని ముంచారు. నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదు. కిసాన్ సమ్మాన్ నిధి నుంచి కేంద్రం నిధులు విడుదల చేసినా రైతుల్ని నష్టపరిచారు. ప్రధాన మంత్రి గారు కేంద్రం నుంచి చిన్న బిడ్డలకు మధ్యాహ్నం ఉచిత భోజనం ఇస్తుంటే దాన్ని వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కింద మార్చుకున్నారు. మిషన్ వాత్సాలయ, శక్తి పథకాలను జగనన్న గోరుముద్ద, జగనన్న పాలు అంటూ రాష్ట్ర పథకాలుగా మార్చుకున్నారు. జగన్ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను ఇళ్లకు మళ్లించడంతోపాటు పేదల గృహ నిర్మాణానికి కేంద్రం ఇస్తున్న రూ. లక్షా 80 వేలతో ఇళ్లు కట్టించి జగనన్న కాలనీలుగా పేరు పెట్టుకున్నారు. శ్రీ మోదీ గారి నాయకత్వంలో దేశ వ్యాప్తంగా రోజుకి 38 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మితం అవుతున్నాయి. రాష్ట్రంలో లక్షలాది మంది యువత ఉన్నారు. అణువణువునా దేశ భక్తిని నింపుకున్న జాతి మనది. మాలో ప్రతి ఒక్కరిలో జాతీయోద్యమ స్ఫూర్తి ఉంది. టీడీపీ, జనసేన కూటమి మీతో కలసి వికసిత్ భారత్ వైపు అడుగులు వేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

*** ఎక్కడెక్కడి కళాకారుల్ని.. శాస్త్రవేత్తల్ని.. సమాజ సేవకుల్ని గుర్తించారు**

భారత దేశంలో పద్మ అవార్డులను కూడా రాజకీయం చేసేవారు. శ్రీ మోదీ గారు ఎవరూ గుర్తించని గొప్ప వ్యక్తులను పరిచయం చేశారు. విమాన ప్రమాదంలో కుటుంబాన్ని కోల్పోయి స్వదేశంలో సేవలు అందిస్తున్న డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ గారిని గుర్తించారు. 500 ఏళ్ల చరిత్ర కలిగిన ఏటికొప్పాక బొమ్మల కళని ముందుకు తీసుకువెళ్తున్న శ్రీ సీవీ రాజు గారిని గుర్తించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న 33 ఆర్కిడ్స్ జాతులను ప్రపంచానికి తెలియచేసిన శాస్త్రవేత్త శ్రీ అబ్బారెడ్డి నాగేశ్వరరావు గారికి పద్మశ్రీ ఇచ్చారు. హరికథ కళాకారులు శ్రీ సచ్చిదానంద శాస్త్రి గారిని, తోలుబొమ్మలాట కళాకారులు శ్రీ దళవాయి చలపతిరావు గారిని శ్రీ మోదీ గారు గుర్తించారు. పోలియో వ్యాధిగ్రస్తులకు 10 లక్షలకు పైగా ఆపరేషన్లు చేసిన డాక్టర్ సుంకర వెంకట ఆదినారాయణ గారిని, స్థపతి శ్రీ వేలు ఆనందాచారి, శ్రీ కిన్నెర మొగిలయ్య లాంటి ఎక్కడెక్కడో ఉన్న కళాకారులను, వైద్యులను గుర్తించి దక్షిణ భారత దేశానికి 135 పద్మ అవార్డులు ఇచ్చిన నాయకులు శ్రీ మోదీ గారు.

*** మేమంతా మీ వెన్నంటే ఉంటాం**

శ్రీ మోదీ గారు రాక ముందు దేశం మొత్తం మీద 100 స్టార్టప్ లు ఉంటే, పదేళ్లలో లక్షా 17 వేల స్టార్టప్ లు మొదలయ్యాయి. అందరి సహకారంతో అందర్నీ కలుపుకుని ముందుకు వెళ్తున్న శ్రీ మోదీ గారి నాయకత్వం దేశంలో ఉంటే, ఐదు కోట్ల ఆంధ్రుల్ని హింసిస్తున్న జగన్ నాయకత్వాన్ని రాష్ట్రం నుంచి పారదోలేందుకు మీ ఆశీస్సులు కావాలి అని అడిగిన వెంటనే అంగీకరించినందుకు మరోసారి ధన్యవాదాలు. 400 పార్లమెంటు స్థానాలు సాధించాలన్నది ప్రధాన మంత్రి శ్రీ మోదీ గారి కల. 100 మందిని ఇస్తే దేశాన్ని మార్చేస్తాను అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో దేశం కోసం ఎవరో ఒకరు వస్తారని కలలు కనే వాడిని. ఇన్నాళ్లకు శ్రీ మోదీ గారు వచ్చారు. ఒక్కరుగా వచ్చి భారత దేశపు శక్తిని ప్రపంచ చరిత్ర పుటల్లోకి తీసుకువచ్చారు. ప్రపంచంలో 10వ ఆర్థిక శక్తిగా ఉన్న దేశాన్ని 5వ స్థానానికి తీసుకువచ్చారు. ముచ్చటగా మూడో సారి ప్రధాని కాబోతున్న శ్రీ మోదీ గారు దేశాన్ని మూడో ఆర్థిక శక్తిగా మార్చబోతున్నారు. భారత దేశాన్ని సూపర్ పవర్ గా, ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా చేయడానికి మేమంతా ఆయన వెన్నంటి నడుస్తాం. కూటమి ప్రభుత్వం వస్తుంది. వైసీపీ అవినీతి కోటల్ని బద్దలు కొడుతుంది. కూటమి ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నాం" అన్నారు.

*** వికసిత్ భారత్ శ్రీ మోదీ కల.. వికసిత్ ఆంధ్రప్రదేశ్ శ్రీ చంద్రబాబు, శ్రీ పవన్ కళ్యాణ్ కల : శ్రీ నారా లోకేష్**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారు మాట్లాడుతూ.. "దేశానికి శ్రీ మోదీ గారి అవసరం ఉంది. దేశం దశా దిశ మార్చిన పదం నమో నమో నమో. తెలుగు జాతి పౌరుషాన్ని శ్రీ ఎన్టీఆర్ ప్రపంచానికి చాటితే, భారత దేశ పౌరుషాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి శ్రీ మోదీ గారు. శ్రీ మోదీ గారు అంటే ప్రైడ్ ఆఫ్ ఇండియా, మేకర్ ఆఫ్ మోడ్రన్ ఇండియా. దేశానికి ఏం కావాలో శ్రీ మోదీ గారికి తెలుసు. పేదరికం లేని భారతదేశం శ్రీ మోదీ గారి కల. సంక్షేమం అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పేదరికం లేని భారత దేశాన్ని తీర్చిదిద్దుతున్నారు. వికసిత్ భారత్ శ్రీ మోదీ గారి కల.. వికసిత్ ఆంధ్రప్రదేశ్ శ్రీ చంద్రబాబు నాయుడు గారు, శ్రీ పవన్ కళ్యాణ్ గార్ల కల. విభజన అనంతరం లోటు బడ్జెట్ అధిగమించి రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి చేపట్టాం. అమరావతి నిర్మాణం చేపట్టాం. ఒకే రాజధాని... అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంగా అడుగులు వేశాం. శ్రీ మోదీ గారి సహకారంతో కేంద్ర ప్రభుత్వ సంస్థలు తీసుకువచ్చాం. 2019 ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ నినాదంతో ప్రజలు మోసపోయారు. ప్రపంచం మొత్తం దేశం వైపు చూస్తుంటే, మన ముఖ్యమంత్రి సౌతాఫ్రికాను ఆదర్శంగా తీసుకున్నారు. కూర్చున్న కొమ్మని నరుక్కున్నారు. వైసీపీ పాలనలో మొదటి బాధితులు యువత. రాష్ట్రం నుంచి పరిశ్రమల్ని తరిమేశారు. కేంద్రం రైల్వే జోన్ ప్రకటిస్తే అవసరం అయిన భూమి ఇవ్వలేదు. మంగళగిరి ఎయిమ్స్ కి నీరు కూడా ఇవ్వలేదు. మోసానికి ప్యాంటు, షర్టు వేస్తే ముఖ్యమంత్రిలా ఉంటుంది. ప్రజలని రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజాగళం ఏర్పడింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు మొదటి అడుగు వేసిన నాయకుడు పవనన్న, ప్రజల తరపున ప్రశ్నిస్తోంది, పోరాడుతుంది మన పవనన్న. శ్రీ మోదీ గారి స్ఫూర్తితో కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి అనే జోడెద్దుల బండిని ముందుకు తీసుకువెళ్తాం" అన్నారు.




*** ప్రజా కంటకుల్ని గద్దె దించేందుకే కూటమి : శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి**

బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి గారు మాట్లాడుతూ.. "దుష్ట పాలన అంతానికి, ప్రజా కంటకుల్ని గద్దె దించడానికి నడుం బిగించి బీజేపీ, జనసేన, టీడీపీలు కలసి ముందుకు వచ్చాయి. ఈ కలయికలో శ్రీ మోదీ గారి స్ఫూర్తి, శ్రీ చంద్రబాబు గారి యుక్తి, శ్రీ పవన్ కళ్యాణ్ గారి శక్తి ఉన్నాయి. గత ఐదేళ్లలో వైసీపీ పేదల నడ్డి విరిచింది. ఏ వర్గానికి న్యాయం చేయని పాలనని రాష్ట్రంలో చూశాం. ఆ దుష్టపాలనను అంతం చేయడానికే మూడు పార్టీలు ఒకే ఆలోచనా విధానంతో ముందుకు వచ్చాయి. ప్రజల ఇబ్బందులు, కడగండ్లు దూరం చేసేందుకు, సుపరిపాలన అందించేందుకు ఈ కలయిక దోహదపడుతుంది. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన చూడాలంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీల నుంచి పోటీ చేస్తున్న కూటమి అసెంబ్లీ, లోక్ సభ అభ్యర్థులు, మూడు పార్టీల నేతలు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 07 మే 2024




# డబుల్ ఇంజిన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తాం



* రాష్ట్ర యువశక్తిని వికసిత్ భారత్ లో అంతర్భాగం చేస్తాం
* రిఫార్మ్, పెర్ఫార్మ్ , ట్రాన్స్ఫార్మ్ సూత్రంతో దూసుకెళ్తాం
* వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ తిరోగమనం... అప్పులు చేసి, అభివృద్ధి మరిచిపోయారు
* వైసీపీ హయాంలో అవినీతి 100 శాతం.. అభివృద్ధి 0 శాతం
* అవినీతిపరులు దోచుకున్న సొమ్మును రికవరీ చేసే చట్టం తెస్తాం
* పోలవరం, మూడు రాజధానుల పేరుతో వైసీపీ కాలక్షేపం
* రాజమహేంద్రవరం ఎన్టీయే కూటమి ఎన్నికల సభలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ

శతఘ్ని న్యూస్: 'ప్రజోపయోగం, ప్రజా క్షేమం పట్టని వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ లో అవినీతి 100 శాతం జరిగితే, రాష్ట్ర అభివృద్ధి సున్నాగా మిగిలిపోయింది. ఇసుక, మద్యం, సహజవనరుల దోపిడీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం అయింద'ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు స్పష్టం చేశారు. అన్ని రంగాలు, అన్ని వర్గాలు వైసీపీ పాలనలో నష్టపోయాయని, అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం నిలువునా ముంచేసిందన్నారు. అభివృద్ధిని దూరం చేసి, ప్రజల జీవితాలను అంధకారంలోకి నెట్టేలా వైసీపీ పాలన సాగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను తిరోగమనం పట్టించిన వైసీపీ పాలన నుంచి బయటపడేయడానికి ఎన్టీయే ప్రభుత్వం రావాలని చెప్పారు. సోమవారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఎన్టీయే కూటమి ఎన్నికల ప్రచారసభలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ మోదీ గారు మాట్లాడుతూ "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రాన్ని ముందుకు నడిపించింది. అన్ని రంగాల్లోనూ ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచింది. రాష్ట్రాన్ని పురోగమన దిశగా తీసుకెళ్లి, రాష్ట్రాన్ని బ్రాండ్ గా చేసింది. రాష్ట్ర విభజన తర్వాత 2019లో మొదలైన వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లోనూ వెనుకబడింది. ప్రగతి రథం పట్టాలు తప్పింది. ఒక్కో రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో చివరకు రాష్ట్రానికి అప్పులు తప్ప ఏమీ మిగల్లేదు. వైసీపీ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని వెనక్కు నెట్టారు. ప్రజల బాగు పట్టించుకోకుండా, వారికి శాశ్వత సాంత్వన కలిగించకుండా పాలన చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఎన్నో పథకాలను పక్కదారి పట్టించారు. కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నో పనులు రాష్ట్ర సహకారం లేక మధ్యలోనే ఆగిపోయాయి. ఇవన్నీ మళ్లీ ప్రారంభం కావాలంటే ఎన్టీయే సర్కారు కావాలి. కేంద్రంలో ఇప్పటికే కాంగ్రెస్ తన అపజయాన్ని ఒప్పుకుంది. ఎన్టీయే కు ఈసారి భారీ మెజారిటీ ఇచ్చేందుకు కూడా ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు వస్తేనే మళ్లీ ఆంధ్రప్రదేశ్ వెలుగులు సాధ్యమవుతాయి.



### * యువశక్తిని నిర్వీర్యం చేశారు

ఆంధ్రప్రదేశ్ యువత ఒకప్పుడు దేశానికి స్ఫూర్తివంతంగా ఉండేవారు. వారిలోని అపర మేధ, ప్రతిభ ప్రపంచాన్ని జయించేలా చేసింది. సాంకేతిక రంగం అభివృద్ధి చెందిన దశలో ఇక్కడ యువత కాలంతో పాటు ముందుకు సాగి, ఎన్నో విజయాలు అందుకున్నారు. గత అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్ యువత శక్తిని నిర్వీర్యం చేశారు. ఇక్కడున్న యువతను కాస్త ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతాలు జరిగేవి. అయితే వైసీపీ ప్రభుత్వం దీన్ని పక్కనపెట్టి యువతకు కనీస ప్రోత్సాహం కూడా ఇవ్వలేకపోయింది. వికసిత భారత్ గా దేశం వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ యువత కూడా దానిలో భాగస్వామ్యం కావాలనేది నా కల. దీనికోసం యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి. వారి అభిరుచిని బట్టి, తగిన విధంగా ప్రోత్సహించడం అనేది అవసరం. ఇది ఎన్టీయే ప్రభుత్వంలో ప్రాధాన్య అంశంగా తీసుకుంటాం. ఆంధ్రప్రదేశ్ వేగవంత అభివృద్ధిలో ఎన్టీయే బాధ్యత తీసుకుంటుంది.

### * పోలవరాన్ని పట్టించుకోలేదు... మూడు రాజధానులంటూ మోసం చేశారు

వైసీపీ హయాంలో పోలవరాన్ని పూర్తిగా పక్కన పెట్టారు. పునరావాసం ఊసే లేదు. కేంద్రం ఈ ప్రాజెక్టుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసింది. వైసీపీ ప్రభుత్వం పోలవరం పునరావాసాన్ని పట్టించుకోలేదు. ఆంధ్రప్రదేశ్ కు సాగు, తాగునీరు సమృద్ధిగా అందజేసే గొప్ప ప్రాజెక్టును నిర్మించలేకపోయారు. దీంతో ఆంధ్రప్రదేశ్ రైతాంగం సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా ఉండే ఆంధ్రప్రదేశ్ లోని రైతులంతా ఇప్పుడు కనీస గిట్టుబాటు ధర లేక, పంటలు పండించేందుకు వెనకడుగు వేయడం బాధిస్తోంది. ఎన్టీయే పాలన వస్తే కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి సంబంధించిన ఇబ్బందులను తీరుస్తాం. వరి ఎక్కువగా సాగు చేసే ఈ ప్రాంతంలో తగిన గిట్టుబాటు ధరలు కల్పించేలా చూస్తాం. వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ రకరకాల ప్రచారం చేసింది. చివరకు ఒక్క రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చింది. మూడు రాజధానుల పేరుతో భారీ స్కాం చేయాలని వైసీపీ భావించింది. రాష్ట్ర ఖజానా ఖాళీ కావడంతో రాజధానుల నిర్మాణాన్ని పక్కన పెట్టింది. సహజ వనరులను వైసీపీ దోచుకుంది. వైసీపీ పాలన అంతా ఇసుక, మద్యం మాఫియాలతోనే నడిచింది. ఈ ప్రభుత్వం అవినీతిలో మంచి స్పీడులో ఉంటే, అభివృద్ధి కాడి వదిలేసింది. మద్యం లావాదేవీల్లోనూ భారీ అవినీతి చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ అయిదేళ్ల పాలనలో అవినీతి నిర్వహణ తప్ప.. అభివృద్ధి నిర్వహణ పూర్తిగా లేదు.

### * అవినీతి సొమ్ము కక్కించేందుకు చట్టం యోచన

2004 నుంచి 2014 మధ్య పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రపంచ దేశాలన్నీ కాంగ్రెస్ పాలన అవినీతి గురించి మాట్లాడుకునేవారు. రోజుకో స్కాం బయట పడేది. ప్రస్తుతం ఇండియా కూటమిలోని నాయకులంతా అవినీతిలో కూరుకుపోయారు. ఈడీ దాడుల్లో ఇండియా కూటమి నాయకులు, కాంగ్రెస్ నాయకుల ఇళ్లలో దొరుకుతున్న డబ్బు కట్టలు దేశాన్ని విస్తుపరుస్తున్నాయి. జార్ఖండ్ లో ఓ కాంగ్రెస్ మంత్రి పీఏ ఇంట్లో పని చేస్తున్న ఓ కూలి ఇంట్లో దొరికిన డబ్బు కట్టలను లెక్కపెట్టేందుకు నోట్ల యంత్రాలే అలసిపోయాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలోనూ ఓ కాంగ్రెస్ ఎంపీ ఇంట్లో భారీగా ధనాగారం బయటపడింది. ఇంతటి డబ్బును కాంగ్రెస్ నేతలు దేనికోసం సేకరిస్తున్నారు..? ఎక్కడికి పంపుతున్నారనే దానిపైనా విచారిస్తాం. ప్రజాధనాన్ని మింగే అవినీతి నేతలను జైలుకు పంపడానికి మోదీ గ్యారెంటీ బలంగా ఉంది. అవినీతిలో దొరుకుతున్న కాంగ్రెస్ నాయకులంతా కాంగ్రెస్ మొదటి తరం కుటుంబానికి సన్నిహితులు. వారు ఈ డబ్బును ఏదైనా సరఫరా కోసం దాచారా.. లేక మరే ఉద్దేశం కోసం దాచారా అనేది తెలియాలి. దీనిపై కాంగ్రెస్ రాకుమారుడి దగ్గర నుంచి జాతి సరైన జవాబును ఆశిస్తోంది. ఈడీకి దొంగలు దొరికినప్పుడల్లా నన్ను ఇష్టానుసారం తిడతారు. శాపనార్థాలు పెడతారు. నేను దేనికీ లొంగే వ్యక్తిని కాను.. వారు ఎన్ని తిట్టుకున్నా, నేను ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటాను. ప్రజల డబ్బుకు కాపాలాగా నిలుస్తాను. వారి డబ్బు వారికే చెందేలా పని చేస్తాను. దేశ వ్యాప్తంగా ఈడీ దాడుల్లో రూ.1.25 లక్షల కోట్ల సంపదను అవినీతి పరుల నుంచి అటాచ్ చేసింది. కేవలం అటాచ్ మెంట్లు, జప్తు కాకుండా అవినీతి పరులు తినేసిన సొమ్మును తిరిగి వారి నుంచే మళ్లీ రాబట్టే కొత్త చట్టాన్ని తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నాం. దోచుకున్న వారి నుంచే మళ్లీ రికవరీ చేసే ఆలోచనతో న్యాయ నిపుణులతో మాట్లాడి చట్టానికి పదును పెడతాం. ఎన్ని అడ్డంకులు వచ్చినా దోపిడీదారులు దోచుకున్న డబ్బును కక్కిస్తాం.

### * ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యాయం కోసం ఎన్టీయేకు ఓటు వేయండి

ఎన్టీయే కూటమి దేశంలోనే కాదు.. ఏ రాష్ట్రంలో కూటమిగా ఉన్నా ఆ రాష్ట్రంలో అధికారంలోకి రాబోతోందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ నెల 13న ప్రజలు వేసే ఓటు ఆంధ్రప్రదేశ్ కు నూతనాధ్యాయం కావాలి. వికసిత్ భారత్, ఆంధ్రప్రదేశ్ కోసం అంతా బాధ్యత తీసుకోవాలి. ఎన్టీయే పాలన నుంచి రాష్ట్ర అభివృద్ధి యాత్ర మొదలు కాబోతోంది. దేశంలో సంస్కరించాలి.. రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్ఫార్మ్ మంత్రంతో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. భారతదేశం గురించి చాలా పాజిటివ్ గా ఆలోచిస్తోంది. చర్చిస్తోంది. ఈ అభివృద్ధి ప్రస్థానంలో అవినీతి వైసీపీని పక్కన పెట్టి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలి. అమరావతి – విజయవాడ నుంచి హైదరాబాద్ అనుసంధానం చేసే రహదారులు నిర్మిస్తాం. ఢిల్లీ – ముంబయి ఇండస్ట్రియల్ కారిడార్ కు ధీటుగా విశాఖ – చెన్నై పారిశ్రామిక కారిడార్ రాబోతోంది. చెన్నై – కోల్ కత హైవే తో ఆంధ్ర స్వరూపం మారుతుంది. రైల్వే జోన్ తో పాటు అన్ని ప్రాంతాలకు జాతీయ రహదారులు, ఫిషింగ్ హార్బర్ లు వస్తాయి. రాష్ట్రానికి అభివృద్ధిని జోడించే కనెక్టవిటీ మరింత పెరిగేలా మా దగ్గర ప్రణాళికలు ఉన్నాయి. సీ ఫుడ్ ఉత్పత్తులను పెంచుతాం. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాన్ని సిరులకు నిలయంగా మారుస్తాం. సీ ఫుడ్ ఎగుమతుల్లో అగ్రగామిగా తీసుకెళ్తాం. ఎన్డీయే హయాంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది.

### * ఎన్డీయే విజయం... ప్రజల విజయం

కేంద్రంలో కాంగ్రెస్ తో రాష్ట్రంలో వైసీపీతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. ఎన్టీయే హయాంలో 500 సంవత్సరాల నాటి అయోధ్య రామమందిరం కలను నిజం చేశాం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా సమస్యను పరిష్కారం చేశాం. కాంగ్రెస్ నేతలు కావాలనే అయోధ్య మందిర ప్రతిష్టాపనను బాయ్ కాట్ చేశారు. వారికి జాతి ఆకాంక్షల మీద నమ్మకం లేదు. ఈసారి ఆంధ్రప్రదేశ్ మోదీ గ్యారెంటీ, చంద్రబాబు నేతృత్వం, పవన్ విశ్వాసం తో అభివృద్ధిలో దూసుకుపోతుంది. ఎన్టీయే విజయం.. ప్రజల విజయం.. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో దూసుకుపోతుంది. ఆంధ్రప్రదేశ్ లో అన్ని చోట్లా ఎన్టీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. ఎంపీ అభ్యర్థులను, ఇటు అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థలను భారీ మెజారిటీ గెలిపించి ఆంధ్రను అగ్రగామిగా తీసుకెళ్లే ప్రయాణంలో ప్రజలు భాగస్వాములు కావాలి'' అన్నారు.

శతఘ్ని న్యూస్
SRI TV
జనగళమే మా గళం
మంగళవారం, 07 మే 2024




# కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సమతుల్యంగా అందిస్తాం




* శ్రీ మోడీ పాలనలో అయోధ్యలో రామమందిరం నిర్మిస్తే... జగన్ పాలనలో శ్రీరాముడికి శిరచ్ఛేదం జరిగింది
* పరిపాలన అంటే పబ్జీ ఆడుకోవడం అనుకొనే ముఖ్యమంత్రి ఉండటం రాష్టానికి శాపం
* జగన్ పాలనలో రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి వెళ్లింది
* ఉత్తరాంధ్ర ప్రాంతంపై కాదు.. ఇక్కడున్న గనులు, భూములపైనే వైసీపీ నాయకులకు ప్రేమ
* అనకాపల్లిలో నిర్వహించిన ఎన్డీఏ ఎన్నికల ప్రచార సభలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు

శతఘ్ని న్యూస్: 'ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పాలనలో అయోధ్యలో రామమందిరం నిర్మిస్తే... వైఎస్ జగన్ పాలనలో శ్రీరామచంద్రుడి విగ్రహానికి శిరచ్ఛేదం జరిగింది. వందలాది దేవతామూర్తుల విగ్రహాలను అపవిత్రం చేశారని, ఆలయ రథాలు తగలబెట్టార'ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు గారు ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలన అంటే పబ్జీ ఆడుకోవడం అనుకునే ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్రానికి శాపం అన్నారు. విశాఖను, మన్యాన్ని డ్రగ్స్ క్యాపిటల్ గా మార్చేసి, యువతను గంజాయికి బానిసలుగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అనకాపల్లిలో నిర్వహించిన ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచార సభలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ... "శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వ పటిమ, శ్రీ చంద్రబాబు గారి అనుభవం, శ్రీ పవన్ కళ్యాణ్ గారి చిత్తశుద్ధి రాష్ట్రానికి ఎంతో అవసరం. 2047 నాటికి దేశం అగ్రరాజ్యంగా ఎదగాలని శ్రీ నరేంద్ర మోదీ గారు ఆలోచన చేస్తుంటే... జగన్ పెత్తందారి పాలన చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని 25 ఏళ్లు వెనక్కి నెట్టారు. అనకాపల్లి నుంచి జనసేన పోటీ చేయాలని భావించింది. ఈ ప్రాంత ప్రజలతో నేను మమేకం అయ్యాను. అయితే బీజేపీ పోటీ చేస్తాను అనగానే మా అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మనస్ఫూర్తిగా అంగీకరించారు. మా కుటుంబానికి కావలసిన శ్రీ సి.ఎం.రమేశ్ గారు పోటీ చేయడం సంతోషకరం.


* తప్పు చేసి ఆ నెపం బీజేపీపై మోపుతున్నారు

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని చెప్పి ప్రమాదకరమైన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను వైసీపీ తీసుకొచ్చింది. ఆస్తులకు రక్షణ లేకుండాపోతుందని ప్రజలు ఎదురు తిరగడంతో యాక్ట్ తెచ్చింది మేము కాదు కేంద్రం అని... ఆ తప్పును బీజేపీ మీదకు తోసేసింది. వైసీపీ పాలనపై ప్రశ్నించిన వారిపై దాడులు చేశారు. అక్రమ కేసులు పెట్టారు. చివరకు ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి కూటమి అభ్యర్థులపై దాడులకు దిగుతున్నారు. వైసీపీ ఎన్ని కవ్వింపులు, కుయుక్తులు పన్నినా గెలిచేది కూటమి ప్రభుత్వమే. రాష్ట్రంలో బలమైన ముద్ర వేస్తున్నాం.

* ఉత్తరాంధ్రను జగన్ వంచించాడు

ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని జగన్ వంచించాడు. ఈ ప్రాంతంలో 8 లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలు తీర్చే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును అటకెక్కించాడు. ఆయనకు నిజంగా ఈ ప్రాంతంపై ప్రేమే ఉంటే సుజల స్రవంతిని సకాలంలో పూర్తి చేసి రైతాంగం కళ్లల్లో ఆనందం నింపేవాడు. వైసీపీ నాయకులకు ఈ ప్రాంతంలో ఉన్న గనులు, భూములపై ఉన్న శ్రద్ధ ప్రజల కష్టాలు తీర్చడంలో లేదు. కూటమి ప్రభుత్వం రాగానే అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యంగా అందిస్తాం. యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. సకాలంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తాం. మహిళల రక్షణకు పెద్దపీట వేస్తాం. రాష్ట్రం అభివృద్ధిపథంలో నడవాలంటే కేంద్రంలో మోడీ సర్కార్, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని" అన్నారు.

# ప్రజలంతా రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించి ఓటు వేసే సమయం వచ్చింది



* శ్రీ మోదీ గ్యారెంటీతో రాష్ట్రం పరుగులు తీయడం ఖాయం
* అన్ని వర్గాలకీ మేలు చేసేలా పాలన అందిస్తాం
* ప్రజల కోసం ఆలోచించిన గొప్ప నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్
* అంతా కలిసి మళ్లీ రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందాం
* అనకాపల్లి ఎన్డీయే కూటమి ఎన్నికల సభలో శ్రీ చంద్రబాబు నాయుడు

శతఘ్ని న్యూస్: 'కొన ఊపిరితో ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఎక్కించాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజలు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. ఇది కల్లోల ఆంధ్రప్రదేశ్, కలల ఆంధ్రప్రదేశ్ కి మధ్య జరుగుతున్న పోరాటం. సైకో జగన్ పోవాలి. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలవాలి. అందుకోసం మూడు పార్టీలు కూటమిగా వస్తున్నామ'ని టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి, ప్రగతి కూటమితోనే సాధ్యమన్నారు. సోమవారం సాయంత్రం అనకాపల్లిలో జరిగిన ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచార సభలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కొణిదెల నాగబాబు గారితో కలసి పాల్గొన్నారు. ఈ సభను ఉద్దేశించి శ్రీ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ.. "రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలి. ప్రజలు బాగుండాలి. అది జరగాలి అంటే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు. అందుకోసం మొదట ముందుకు వచ్చిన వ్యక్తి శ్రీ పవన్ కళ్యాణ్ గారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఏ త్యాగానికి అయినా సిద్ధం అని చెప్పిన వ్యక్తి ఆయన. సీట్ల కోసం ఓట్ల కోసం ఆలోచించలేదు. తనను నమ్ముకున్న ప్రజల కోసం త్యాగం చేయాలని ముందుకు వచ్చారు. అలాంటి వ్యక్తి ప్రజల కోసం విశాఖ వస్తే ఆటంకాలు సృష్టించారు. ఉన్నపళంగా వేరే ప్రాంతానికి తరలించారు. ఆయనకు జరిగిన అవమానం చూసి విజయవాడ వచ్చి సంఘీభావం తెలియచేశాను. నన్ను జైలులో పెట్టినప్పుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నేరుగా వచ్చి సంఘీభావం తెలిపారు. పొత్తు ఉంటుందని ప్రకటించారు. ప్రజా జీవితంలో ఆయన నిజమైన హీరో. నన్ను ఎన్నో ఇబ్బందులు పెట్టారు. అన్నింటినీ భరించాం. ప్రజల్ని కాపాడుకునేందుకు ఎన్నోనిద్రలేని రాత్రులు గడిపాము. ఈ సారి ఎన్డీఏ గెలుపుని ఎవరూ ఆపలేరు. అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి.. సైకోని ఎక్కడికి పంపాలో మీరే చూసుకోండి.


* దేశం.. రాష్ట్రం అభివృద్ధిలో నంబరు 1 కావాలి

శ్రీ మోదీ గారు పదేళ్లలో దేశాన్ని ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దారు. వచ్చే ఐదేళ్లలో మూడో ఆర్థిక శక్తిగా మారుస్తారు. 2047 నాటికి వికసిత్ భారత్ చేస్తారు. వికసిత్ భారత్ శ్రీ మోదీ గారి కల. నా కల, శ్రీ పవన్ కళ్యాణ్ గారి కల వికసిత్ ఆంధ్రప్రదేశ్. శ్రీ మోదీ గారి నాయకత్వంలో దేశం ముందుకుపోవాలి. భారతీయులు ప్రపంచంలో నంబర్ వన్ కావాలి. మన దేశం ప్రపంచంలో నంబర్ వన్ కావాలి. దేశంలో రాష్ట్రం నంబర్ వన్ కావాలి. పేదరికం లేని దేశం, పేదరికం లేని రాష్ట్రం మా కల. అందుకే ఈ కలయిక. శ్రీ మోదీ గారి గ్యారెంటీ, సూపర్ సిక్స్ ప్రజల కోసమే. కూటమి మేనిఫెస్టో ముందు సైకో మేనిఫెస్టో వెలవెలబోయింది. కూటమి 25 పార్లమెంటు స్థానాలు 160కి పైగా అసెంబ్లీ సీట్లు ఖచ్చితంగా గెలుస్తుంది. ఈ ముఖ్యమంత్రి గత ఎన్నికల ముందు బుగ్గలు నిమురుతూ రోడ్లు పట్టుకుని తిరిగాడు. అధికారంలోకి వచ్చాక బాదుడే బాదుడు. సైకో బాదుడుకి ప్రజలు అలసిపోయారు. శుక్రవారం అయితే ప్రొక్లెయిన్ వస్తుంది. ఎవరి ఇల్లు కూలగొడతాడో తెలియదు. ఈ గూండా గిరి అణచివేయడానికి, అమరావతి నిర్మాణం చేయడానికి, పోలవరం నిర్మాణం పూర్తి చేసి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా నీరివ్వడం కోసమే మా కలయిక. అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేసి సుపరిపాలన అందిస్తాం. దేవాలయాలు కాపాడుతాం. అన్ని వర్గాలకు పూర్తి న్యాయం చేస్తాం.

* పోలవరం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం

శ్రీ మోదీ గారి సహకారంతో పోలవరం పూర్తి చేస్తాం. అభివృద్ధిని పట్టాలు ఎక్కిస్తాం. శ్రీ మోదీ గారి గ్యారెంటీలు, కూటమి మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్లండి. జగన్ డ్రామాలు అందరికీ అర్థమయ్యాయి. తన తండ్రిని రిలయన్స్ అధినేత చంపేశాడంటూ వారి షాపుల మీద దాడి చేశాడు. ఎన్నికల తర్వాత ఆ రిలయన్స్ అధినేత చెప్పిన వారినే రాజ్య సభకు పంపాడు. ఉత్తరాంధ్ర ప్రాంతం వైసీపీ నాయకుల దోపిడీకి అడ్డాగా మారింది. ప్రజల భూముల మీద కన్నేశారు. ఒక్క పని చేసింది లేదు. భోగాపురంలో విమానాశ్రయానికి పునాది రాయి వేస్తే దాని మీద మళ్లీ పునాది రాయి వేశాడు. ఈ స్టిక్కర్ ముఖ్యమంత్రి, అసమర్ధ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని నాశనం చేశాడు. శ్రీ మోదీ గారి నాయకత్వంలో అభివృద్ధితో కూడిన నీతివంతమైన పాలన అందిస్తాం. సంపద సృష్టిస్తాం. ఆదాయం పెంచి అందరికీ పంచుతాం. కూటమి ప్రభుత్వంలో ఆడబిడ్డ నిధి కింద నెలకి రూ. 1500 ఇస్తాం, తల్లికి వందనం కింద ప్రతి బిడ్డకు రూ. 15 వేలు అందచేస్తాం. ప్రతి బిడ్డని చదివించే బాధ్యత తీసుకుంటాం. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందచేస్తాం. శ్రీ మోదీ గారి గ్యారెంటీలో చెప్పిన విధంగా మహిళల్ని లక్షాధికారుల్ని చేస్తాం. శ్రీ మోదీ గారు కల్పించిన 33 శాతం రిజర్వేషన్ తో వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు, శాసనసభలలోకి పెద్ద ఎత్తున మహిళలు వచ్చి చేరతారు. యువతకు ఉద్యోగాలు కావాలన్నా కూటమి రావాలి. కూటమి ప్రభుత్వంలో మెగా డీఎస్సీపై మొదటి సంతకం పెడతాం. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తాం. కేంద్రంలో శ్రీ మోదీ గారిని , రాష్ట్రంలో నన్ను, శ్రీ పవన్ కళ్యాణ్ గారిని చూస్తే పెట్టుబడులు వస్తాయి. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇప్పిస్తాం. రైతుని రాజుని చేస్తాం. పింఛన్లు ఏప్రిల్ నెల నుంచి రూ. 4 వేలు ఇస్తాం. ఒకటో తేదీన ఇంటి వద్దే ఆ మొత్తం అందచేస్తాం. శవరాజకీయాలు చేయం. ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి, ప్రజాస్వామ్యానికి నియంతృత్వానికి మధ్య జరుగుతున్న యుద్ధం. కూటమిని గెలిపించే బాధ్యత తీసుకోండి. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి" అని అన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం



మంగళవారం, 07 మే 2024


## అవినీతే వైసీపీ అజెండా



* ల్యాండ్, శాండ్, వైన్, మైన్ లో కోట్లు దోచేశారు
* జగన్ కు రాజకీయ వారసత్వంపై ఉన్న శ్రద్ధ... ప్రాజెక్టులను పూర్తి చేయడంలో లేదు
* పోలవరం, సుజల స్రవంతి ప్రాజెక్టులను గాలికొదిలేశారు
* చెరకు రైతులకు, మత్స్యకారులకు అండగా ఉంటాం
* రైల్వే కార్యాలయాలకు భూమి ఇవ్వని ప్రభుత్వం ఇది
* ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి
* అనకాపల్లి ఎన్డీఏ ఎన్నికల సభలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

శతఘ్ని న్యూస్: భారతీయ జనతా పార్టీది అభివృద్ధి మంత్రమయితే... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది అవినీతి మంత్రమని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు పేర్కొన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ లో ఇష్టానుసారం దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆటంకాలు సృష్టిస్తూ ప్రజలను నిలువునా ముంచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి వైఎస్ఆర్ నుంచి రాజకీయ వారసత్వం అందుకున్న జగన్... ఆయన ప్రారంభించిన ఇరిగేషన్ ప్రాజెక్టులను మాత్రం పూర్తి చేయలేకపోయాడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమని, కేంద్రంలో ఎన్డీఏ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం అనకాపల్లిలో ఎన్డీఏ నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ నరేంద్ర మోదీ గారు మాట్లాడుతూ... "తెలుగు భాష, అనకాపల్లి బెల్లం రెండు చాలా మధురమైనవి. ఈ మాధుర్యం జూన్ 4న మరింత పెరుగుతుంది. ఆ రోజు ఎన్నికల ఫలితాల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించబోతోంది. ఎన్డీఏ హయాంలో భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించింది. చంద్ర మండల దక్షిణ ధృవంపై తొలిసారి అడుగుపెట్టిన దేశంగా చరిత్ర లిఖించింది. మునుపటితో పోల్చితే ప్రపంచంలో భారతదేశ గౌరవం పెరిగింది. ఈ గౌరవం ప్రతి భారత పౌరుడి ఛాతి ఉప్పొంగేలా చేసింది. ముఖ్యంగా ప్రవాస భారతీయులు గర్వంతో తలపైకెత్తేలా చేసింది.

* రైల్వే జోన్ ఇచ్చాము... కార్యాలయానికి వైసీపీ సర్కార్ భూమి ఇవ్వలేదు

ఎన్డీఏ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల ఆదుకుంటాం. అనకాపల్లి– అనంతపురం ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మించాం. రాయపూర్–విశాఖ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణంలో ఉంది. కోలకత్తా– చెన్నై ఎక్స్ ప్రెస్ హైవే ఈ ప్రాంతం మీద నుంచే వెళ్తుంది. 2014 వరకు రాష్ట్రంలో 4 వేల కి.మీ. జాతీయ రహదారి ఉంటే ఇప్పుడు అది తొమ్మిది వేలకు పెరిగింది. కర్నూలులో ట్రిపుల్ ఐటీ, తిరుపతిలో ఐఐటీ, ఐసర్, విశాఖలో ఐఐఎం స్థాపించాం. పెట్రోలియం విశ్వవిద్యాలయం, పూడిమడకలో గ్రీన్ ఎనర్జీ పార్క్ కు అనుమతులు ఇచ్చాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రారంభానికి రూ. వెయ్యి కోట్లు అందించాం. దీనివల్ల పెట్టుబడులు పెరిగి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ కు కేంద్రం ఆమోదం తెలిపి భూమి కేటాయించమని కోరితే రాష్ట్రం ప్రభుత్వం ఇప్పటి వరకు భూమి కేటాయించలేకపోయింది. కేంద్ర ప్రభుత్వంగా మేము రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే వైసీపీ ఎందుకు చేయలేకపోతోంది. వాళ్లు అభివృద్ధి పనులు చేయకపోగా.. మేము చేస్తున్న పనులకు మోకాలడ్డుతున్నారు.

* కేంద్రం 24 లక్షల ఇళ్ళు మంజూరు చేసింది

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రంలో పేదలకు 24 లక్షల ఇళ్లు మంజూరు చేస్తే అందులో సగం కూడా వైసీపీ ఇవ్వలేదు. పేదల బాధలు మోదీ తీరుస్తుంటే... వీళ్లకు బాధ కలుగుతోంది. వైసీపీది ఒకటే అజెండా అవినీతి... అవినీతి. వాళ్లకు అవినీతి తప్ప అభివృద్ధి పట్టదు. ఇందుకు ఉదాహరణే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు. 8 వేల ఎకరాలకు నీరందించే ఈ ప్రాజెక్టును వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. తండ్రి నుంచి రాజకీయ వారసత్వం తీసుకున్న జగన్.. ఆయన ప్రారంభించిన ప్రాజెక్టును మాత్రం పూర్తి చేయలేకపోయాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుదీ అదే పరిస్థితి. కేంద్రం ఇప్పటి వరకు రూ. 15 వేల కోట్లు అందించింది. ప్రాజెక్టు పనులు సకాలంలో చేయడంలోనూ, నిర్వాసితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది.

* చెరకు రైతుల బతుకుల్లో వెలుగులు నింపుతాం

రాష్ట్రం, ముఖ్యంగా అనకాపల్లి ప్రాంతం చెరకు సాగుకు కేంద్రంగా ఉంది. ఈ ప్రాంతంలో అనేక చక్కర కర్మాగారాలు మూతపడ్డాయి. ప్రభుత్వ విధానాల వల్ల చెరకు పంటను పండించాలంటేనే రైతులు భయపడే స్థాయికి వెళ్లారు. సకాలంలో బిల్లులు చెల్లించకుండా వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెరకు రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతాం. పెట్రోల్ లో ఇథనాల్ కలపడాన్ని ప్రోత్సహిస్తున్నాం. దీనివల్ల రూ. 8 వేల కోట్లు చెరకు రైతులకు అందుతాయి. భారీగా లబ్ధిపొందుతారు. మత్స్యకారుల అభ్యున్నతి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తాం. కిసాన్ క్రెడిట్ కార్డులు అందిస్తాం. ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు పెంచి ఆర్థికంగా ఆదుకుంటాం.

* హద్దులు లేని అవినీతే కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల గుర్తింపు

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కాంగ్రెస్ పోయిందని సంతోషించేలోపు వైఎస్ఆర్ కాంగ్రెస్ వచ్చింది. కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు వేరు వేరు కాదు. రెండు పార్టీల గుర్తింపు ఒక్కటే అదే హద్దులు లేని అవినీతి. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో భూ మాఫియా రాజ్యమేలుతుంటే... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, వైన్ మాఫియా రాజ్యమేలుతోంది. కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల హయాంలో మన సంస్కృతిపై దాడి జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ రామమందిర ప్రారంభోత్సవ ఆహ్వానాన్ని బహిరంగంగా తిరస్కరిస్తే... ఇక్కడ ఏకంగా దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయి. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేవాలయాలపై దాడులను ఆపుతామ"ని హామీ ఇచ్చారు.

## శ్రీ సాయి ధరమ్ తేజ్ పై దాడి ప్రయత్నాన్ని ఖండిస్తున్నాం



* వైసీపీ మార్కు రౌడీయిజంతో బెదిరించాలని చూస్తే ఉపేక్షించేది లేదు
* జన సైనికుడు శ్రీ శ్రీధర్ తలకు గాయం కావడం బాధాకరం
* పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ శ్రీధర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం తాటిప్రత్తి గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం చేస్తున్న సందర్భంలో శ్రీ సాయి ధరమ్ తేజ్ గారిపై వైసీపీ రౌడీ మూకలు దాడి చేసే ప్రయత్నానికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వైసీపీ మూకలు విసిరిన గాజు ముక్కలు తగిలి స్థానిక జన సైనికుడు శ్రీధర్ తలకు తీవ్రమైన గాయం కావడం చాలా బాధాకరం. పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీధర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం. జనసేన పార్టీ ర్యాలీ సందర్భంలో వైసీపీ రౌడీలు ఘర్షణ వాతావరణం సృష్టించి జన సైనికులను భయాందోళనలకు గురి చేసేందుకు రాళ్లు, గాజు సీసాలు విసిరే ప్రయత్నం చేశారు. జనసేన పార్టీ చేస్తున్న ర్యాలిలోకి వైసీపీ రౌడీ మూకలు చొచ్చుకొని రావడం, వైసీపీ జెండాలు ప్రదర్శిస్తూ జన సైనికులపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నా స్థానిక పోలీస్ అధికారులు వారిపై చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం..? వైసీపీ మార్కు రౌడీయిజంతో బెదిరించాలని చూస్తే ఉపేక్షించేది లేదు. ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ అధికారులను కోరుతున్నాం అని శ్రీ నాగబాబు పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా సోమవారం రేణిగుంట పట్టణం, అనాసంపల్లి రోడ్డు, పాంచాలి నగర్ 1,2,3,4 వీధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థానానికి టీడీపీ సుధీర్ రెడ్డికి సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని, పార్లమెంట్ ఎంపీ స్థానానికి బీజేపీ వరప్రసాద్ కి కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఉమ్మడి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ గారు, నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. గత 5 సం.|| నియోజకవర్గంలో ఉంటూ ప్రజల తరపున పోరాడిన విధంగానే రానున్న రోజుల్లో అధికారంలో ఉంటూ జనసేన తరపున అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలందరికీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన–టీడీపీ–బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 07 మే 2024









## ఎన్డీఏ కూటమిని గెలిపించండి: దాసరి రాము

శతఘ్ని న్యూస్: నరసాపురం: ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన సంక్షేమ పథకాలు అమలు అవుతాయని బలిజ కాపు సౌత్ ఇండియా కన్వీనర్ దాసరి రాము అన్నారు. సోమవారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి రాము మాట్లాడుతూ సంపద సృష్టించకుండా అప్పులు చేసి పథకాలు ఇస్తూ పోతే రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకు పోతుందన్నారు. వైసిపి చేతకాని విధానాల వల్ల రాష్ట్రం 10 లక్షల కోట్లు అప్పులు ఊబిలో కూరుకుపోయిందన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి లేదని, ఉపాధి లేక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వలస పోయే పరిస్థితి తలెత్తుందన్నారు. ఇసుకను పక్క రాష్ట్రాలకు తరలించి వైసీపీ నాయకులు వేల కోట్లు దండుకుంటున్నారంటూ ఫైర్ అయ్యారన్నారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి మారాలంటే రానున్న ఎన్నికలలో కూటమిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో నరసాపురం బిజెపి ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ వర్మ, ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ను గెలిపించాలని కోరారు. అన్ని వర్గాలకు అండగా జనసేన నిలుస్తుందన్నారు. ఎక్కడ చుట్టుపక్క రాష్ట్రాలలో దొరకని మందు బ్రాండ్లు ఏపీలో దొరుకుతాయి అన్నారు. మళ్లీ రాష్ట్రం గాడిలో పడాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు.జనసేన పార్టీ అధికారం కోసం వచ్చిన పార్టీ కాదు, సేవ చేయడం కోసం వచ్చిన పార్టీ అన్నారు. పేద కులాలు నుండి వచ్చిన పార్టీ జనసేన అన్నారు. వ్యతిరేక ఓట్లు చీల కూడదని టీడీపీ, జనసేన పార్టీ పొత్తు పెట్టుకుందన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళి కృష్ణ పిఠాపురం లో నెగ్గేది పవన్ కళ్యాణ్ అని, పవన్ భారీ మెజారిటీతో గెలుపొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో చినిమిల్లి సత్యనారాయణ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వర్ధనపు ప్రసాద్, మాదాసు కోటేశ్వరరావు గుబ్బల మార్రాజు, పోలిశెట్టి నళిని తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జెండా ఎగరేద్దాం!



శతఘ్ని న్యూస్: చల్లపల్లి: 2024 ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులిద్దరినీ గెలిపించుకోవడం ద్వారా జనసేన జెండాను సగర్వంగా ఎగరేయాలని జనసేన రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జనసేన స్థానిక కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలి రాజేష్ మాట్లాడుతూ, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ లను భారీ మెజారిటీతో గెలిపించి, జనసేన సత్తా చాటి చెప్పాలని అన్నారు. కూటమి మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం, బీజేపీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ, పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జనసేన నేతలు కూనపరెడ్డి శ్రీనివాసరావు, వల్లభనేని బాల కోటేశ్వరరావు, అడపా రాంబాబు, బొందలపాటి వీరబాబు, గాజుల తాతారావు, సోమిశెట్టి రాఘవ, పిండిశెట్టి నిరంజన్, ఉరిమి మణికాంత్, తోట మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి గెలుపు కోసం జనసేన పల్లెబాట



శతఘ్ని న్యూస్: పార్వతీపురం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలనుసారంగా ఎన్డీఏ కూటమి గెలుపు కోసం పార్వతీపురం జనసేన మండల టీమ్ మండల అధ్యక్షులు అగూరు మణి ఆధ్వర్యంలో జనసేన పల్లెబాట కార్యక్రమం పార్వతీపురం నియోజకవర్గం, పార్వతీపురం మండలం, పెద్దమరికి పంచాయతీ చినమరికి గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి ప్రచారంలో భాగంగా జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఆగూరు మణి ఆ గ్రామ ప్రజలతో మమేకమై ఉమ్మడి అభ్యర్థులైన ఎమ్మెల్యే అభ్యర్థి బొనేల విజయచంద్రని సైకిల్ గుర్తు పైన మరియు ఎంపీ అభ్యర్థి క్రొత్తపల్లి గీత గారిని కమలం గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించి అవినీతి పరులైనా వైయస్సార్సిపి నాయకులు గద్దె దింపి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే ఎన్డీఏ కూటమి గెలిపించవల్సినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసేన పార్టీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి చిట్లు గణేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు ఖాతా విషేశ్వరరావు, గుంట్రెడ్డి గౌరీశంకర్, అక్కెన భాస్కర్, ప్రాత పవన్, తిరుమరెడ్డి కనకరాజు, జనార్ధన్ రావు, నవీన్, శరత్, తాతబాబు మహేష్, జగదీష్, రవి, గౌరీశంకర్, టిడిపి నాయుకులు మరిచర్ల సత్యం నాయుడు, గౌరా గుంప స్వామి, గొబ్బూరు శంకర్రావు, నెక్కెట్ల సత్యం, జనసేన, టిడిపి, బిజెపి కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు స్వాగతం పలికిన పాశం నాగబాబు

శతఘ్ని న్యూస్: నూజివీడు: కూటమి అభ్యర్థి కొలుసు పార్ధ సారథి ఎన్నికల ప్రచారంలో భాగంగా నూజివీడు ప్రజాగళం సభకి విచ్చేసిన టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త బర్మా ఫణి బాబుతో కలిసి స్వాగతం పలికిన జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ ఎన్నికల కమిటి సభ్యులు పాశం నాగబాబు.



## ఎన్డీఏ కూటమికి మద్దతుగా ఇమ్మడి కాశీనాథ్ ప్రచారం

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, మార్కాపురం పట్టణం 22వ వార్డు నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం, జనసేన మరియు బిజెపి పార్టీల మార్కాపురం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణరెడ్డిని మరియు ఒంగోలు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మరియు ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మార్కాపురం పట్టణ 22వ వార్డ్ ఇంచార్జ్ పూజా లక్ష్మి, జనసేన, తెలుగుదేశం, మరియు బిజెపి నాయకులు, 22వ వార్డు కూటమి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.




## ఎన్డీఏ కూటమికి మద్దతుగా ఏపీ శివయ్య, మోతుకురి సోమశేఖర్ ప్రచారం



శతఘ్ని న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం: ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య, మోతుకురి సోమశేఖర్ నాయుడు. పూతలపట్టు నియోజకవర్గం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కలికిరి మురళీమోహన్ గెలుపునకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఐరాల మండలం కార్యనిర్వాహక కార్యదర్శి మోతుకురి సోమశేఖర్ నాయుడు. ఆయన ఓటర్లకు సూపర్ సిక్స్ పథకాలు గురించి ఓటర్లకు తెలియపరిచారు. జాబు రావాలంటే బాబు రావాలి. బాబు రావాలంటే సైకో పోవాలి. ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి రెండు ఓట్లు వేయాలి ఒకటి పూతలపట్టు నియోజకవర్గం కలికిరి మురళి మోహన్ కి సైకిల్ పై బటన్ నొక్కాలి, చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావుకి సైకిల్ గుర్తుపై బటన్ నొక్కాలి. రెండు ఓట్లు సైకిల్ కి వేసి అఖండ విజయంతో గెలిపించి మురళీమోహన్ ని అసెంబ్లీకి, దగ్గుమల్ల ప్రసాద్ రావు ని పార్లమెంట్ కి పంపించాలని అప్ సివైష్ ఓటర్లకు తెలియజేశారు. వేదగిరి వారి పల్లి పంచాయతీ గ్రామాల్లోని ప్రజలకు చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయితే వాటి ప్రయోజనాలు గురించి ఓటర్లకు వివరించారు. ఇంట్లో చదువుకునే విద్యార్థి ఉంటే 15 వేల రూపాయలు ఇస్తారని, మహిళలు బస్సు ప్రయాణం ఉచితమని, ఒక్క సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితమని, 50 సంవత్సరాలు నిండిన వారికి నాలుగు వేల రూపాయలు ప్రతినెలా పెన్షన్ ఇస్తారని, ఒక ఇంట్లో ముగ్గురు పిల్లలు ఉన్నట్లయితే ప్రతి విద్యార్థికి 15000 చొప్పున ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు పురుషోత్తం, వాసు రాయల్, రుషి నాయుడు, గంగి నాయుడు, బాలకృష్ణ, హరిప్రసాద్, శివ రాయల్, నాంపల్లి సర్పంచ్ స్వర్ణ ప్రశాంత్, బాలాజీ, అరుణ్, చంద్రమణి, జయచంద్ర, దామోదరం చంగల్ రాయి నాయుడు పంచాయతీలోని ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 07 మే 2024




# కూటమిని గెలిపించడం చారిత్రాత్మక అవసరం



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: రాష్ట్రంలో కూటమిని అధికారుల్లోకి తీసుకురావడం చారిత్రాత్మక అవసరమని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం పాతూరులోని 10,12 వార్డుల్లో బొలిశెట్టి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీలతో కలిసి ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని లేకుండా ప్రజలను ఓట్ల కోసం పాములుగా వాడుకుంటున్న జగన్మోహన్ రెడ్డిని సాగనంపడం ప్రజల బాధ్యత అని ఆ కార్యక్రమానికి తాము ప్రతినిధులుగా మాత్రమే ఉంటున్నామని కూటమిని గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఒక పక్క అవినీతి, మరోపక్క అధికారులు అండతో కబ్జాలకు పాల్పడుతున్న కొట్టును తరిమికొట్టాలని లేదంటే ప్రజలకు భద్రత ఉండదని సూచించారు. రాష్ట్రంలో జగన్ లాండ్ గ్రాఫిక్ యాక్ట్ పేరుతో మన ఆస్తులను హస్త గతం చేసుకునేందుకు పన్నాగం పన్నుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ అధికారంలోకి వస్తే మన ఆస్తులపై జగన్ దోచుకునే ప్రమాదం ఉంటుందని వాటిపై కనీసం కోర్టు కూడా వెళ్లలేని విధంగా ఈ యాక్ట్ రూపొందించారని హెచ్చరించారు. ఎస్సీ సామాజిక వర్గం మద్దతుతో అందలమెక్కిన జగన్ ప్రస్తుతం వారికి రాజ్యాంగం కల్పించిన నిధులను, గత ప్రభుత్వాలు అందించిన పథకాలను అందించడంలో చిన్న చూపు చూశారన్నారు. రాష్ట్రంలో రామరాజ్యం రావాలంటే కూటమి అధికారం తోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

# రాక్షస పాలన అంతముందించేందుకు జనమంతా ఏకమవుతున్నారు

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: బి కొండెపాడు నుంచి వైసీపీ నుంచి భారీగా జనసేనలో చేరికల సందర్భంగా మాట్లాడిన బొలిశెట్టి రాష్ట్రంలో జగనాసురుడు రాక్షస పాలన అంతముందించేందుకు జనమంత ఏకమవుతున్నారని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండలం, బి కొండేపాడు నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ వి కట్ట దానయ్య, మాజీ ఎంపీపీ కట్ట పద్మావతిలతోపాటు వారి అనుచరులు ఆ గ్రామానికి చెందిన నెంబర్లు నాయకులు కార్యకర్తలు బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ కట్ట దానయ్య మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన తమకు నిధులు, విధులు లేకుండా జగన్ ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందని ఆ పాలనకు చరమగీతం పాడేందుకు వైసీపీ నుంచి జనసేనలోకి చేరుతున్నామన్నారు. అనంతరం జనసేన యువనాయకుల బులిసెట్టి రాజేష్ జనసేన పార్టీలోకి చేరిన వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీలో పనిచేసిన వారందరికీ సమాన ప్రాధాన్యత ఇస్తామని, ప్రజా సమస్యల పరిష్కరించడమే మనలక్ష్యం కావాలని కోరారు.



# తాటిపర్తిలో జనసైనికులపై దాడి అమానుషం



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: దౌర్జన్యాలతో, దాడులతో, బెదిరింపులతో అధికారంలోకి రావాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కలలు కంటున్నారని, ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుస్పష్టమైన తీర్పుతో సిద్దంగా ఉన్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్, ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పెంటేల బాలాజి చెప్పారు. ఆయన కార్యాలయంలో బాలాజి విలేకర్లతో మాట్లాడుతూ కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో జనసైనికులపై వైసీపీ వర్గీయులు దాడికి పాల్పడ్డారని, సినీ హీరో సాయి ధరమ్‌తేజ్ కాన్వాయ్ ముందుకు వెళుతున్న తరుణంలో గుర్తుతెలియని వ్యక్తి రాయి వెసిరారని తెలిపారు. ఈ దాడుల్లో జనసేనికులు గాయపడ్డారని, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఖండించారు. సాయిధరమ్‌తేజ్ పర్యటనకు అనూహ్య స్పందన రావడంతో తట్టుకోలేక ఉక్రోషంతో వైసీసీ నాయకులు దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. భవిష్యత్తుకు భరోసా ఇచ్చే కూటమికి ఓటు వేయాలి వైసీసీకి ఓటమి ఖారారైందని, ఈ విషయం తెలిసే దౌర్జన్యాలకు ప్రలోభాలకు తెరతీసారని బాలాజి తెలిపారు. చివరకు ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉందని తెలిసి పోస్టల్ బ్యాలట్ ఉపయోగించుకుంటున్న వారిని ప్రసన్నం చేసుకునేందుకు వైసీసీ నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కరెన్సీ నోట్ల కట్టలతో గ్రామాల్లో ఓట్ల వేట మొదలుపెట్టారని, ముందుగానే నగదు సంచులను చేరవేస్తున్నారని ఆరోపించారు. తిరిగి అడ్డదారిలో అధికారంలో రావాలని వైసీసీ అనేక చర్యలకు పాల్పడుతుందని వివరించారు. అధికారులు నిష్పక్షపాతం వ్యవహరించాలని, వైసీసీ నాయకుల ప్రలోభాలను అడ్డుకొని, ఓటర్లు భయాందోళలకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్లు వైసీసీ ప్రలోభాలకు లోను కాకుండా భవిష్యత్తుకు భరోసా ఇచ్చే కూటమికి ఓటు వేయాలని సూచించారు.

# ఎన్డీఏ కూటమికి మద్దతుగా చిలకం మధుసూదన రెడ్డి ప్రచారం

శతఘ్ని న్యూస్: ధర్మవరం నియోజకవర్గం, ధర్మవరం రూరల్ రేగాటిపల్లి, ముచ్చురామి, సీతారాంపల్లి గ్రామాలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రచారం చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి. గ్రామాల్లో పర్యటిస్తూ కచ్చితంగా జనసేన, బిజెపి, తెలుగుదేశం ఉమ్మడి కూటని అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ను గెలిపించుకొని ధర్మవరం నియోజకవర్గంలో రౌడీ రాజ్యం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని తెలియజేస్తూ రాష్ట్రంలో కూడా వైసీపీ ప్రభుత్వాన్ని కచ్చితంగా గద్దె దింపుతున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జనసేన పార్టీకి మద్దతుగా వాడరేవు లోవరాజు ఎన్నికల ప్రచారం

శతఘ్ని న్యూస్: ఫిషింగ్ హార్బర్ పేటలో సోమవారం సిటీ కార్యదర్శి వాడరేవు లోవరాజు జనసేన పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ కార్యదర్శి లోవరాజు మాట్లాడుతూ.. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి నానాజీ గారిని కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ గారిని గెలిపించాలని ప్రజలను కోరారు. టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వచ్చాక సముద్ర వేట విరామ సమయంలో మత్స్య కారులకి 20000 రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వడం జరుగుతుందని మత్స్యకార సోదరులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలెపుకృష్ణ, మాజీ ఎంపీటీసీ శ్రీను, పాలెపు ఈశ్వర్, వాడరేవు మల్లేశ్వరరావు, మెడ నూకరాజు, బాలసుబ్రమణ్యం, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 07 మే 2024





## నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చి నరసాపురం నియోజకవర్గం కేపీ పాలెం నార్త్ గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు బెల్లపుకొండ వెంకట సూర్యనారాయణ, పావురాల భగవాన్, బిరజా సత్యనారాయణ, బిరజా వీరాస్వామి, బిరజా రాంబాబు, బిరజా సూరి, పావిరాల చంటి, పావిరాల పుల్లయ్య, పావిరాల ఆనంద్, బెల్లపుకొండ కార్తీక్, కొత్తపల్లి సుబ్బారావు, బెల్లపుకొండ అచ్చయ్య నాయుడు, కేశిరెడ్డి ఆదినారాయణ, కేశిరెడ్డి నాని, బెల్లపుకొండ నాయుడు, మాదిరెడ్డి నాగరాజు, మాదిరెడ్డి శ్రీను, మాదిరెడ్డి రమేష్, మాదిరెడ్డి కొండయ్య, గుడపాటి వరదరాజు, నేతల కన్నందాసు మరియు దాదాపుగా 50 మంది మాజీ శాసన సభ్యులు కొత్తపల్లి జానకిరామ్ ఆధ్వర్యంలో మరియు టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి నాయకర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## చిన్న సారవ గ్రామంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరికలు




శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి నరసాపురం నియోజకవర్గం, చిన్న సారవ గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు చింతపల్లి కనకరాజు, చింతపల్లి రామచంద్రరావు, చింతపల్లి త్రిమూర్తులు, గుబ్బల నాసీరు, చింతపల్లి రామకృష్ణ, చింతపల్లి రాంబాబు, చింతపల్లి చిట్టిబాబు, గుత్తుల సురేష్ మరియు దాదాపుగా 50 మంది కటకంశెట్టి సంజీవరావు, కంచర్ల ఫణికర్ మరియు ఫణికుమార్ ల ఆధ్వర్యంలో మరియు టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## నందలూరు మండలంలో ఎన్డీఏ కూటమి ప్రచారంలో పాల్గొన్న యల్లటూరు శ్రీనివాస రాజు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం నలతిమ్మాయపల్లె గ్రామ పంచాయతీలోని సోమవారం యలమరాజుపల్లె నుండి సడిగడ్డ వరకు జనసేన, బిజెపి, టిడిపి కూటమి ప్రచారంలో రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మరియు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొని ఇంటింటికి ప్రచారం చేసి ర్యాలీలో పాల్గొన్నారు. టిడిపి నాయకులు యెద్దల సుబ్బరాయుడు, యల్లటూరు శివరామరాజు, మేడా విజయశేఖర్ రెడ్డి, పోలి సుబ్బారెడ్డి, సమ్మెట శివప్రసాద్, యెద్దల విజయసాగర్, పాలగిరి మల్లికార్జున రెడ్డి, బిజెపి నాయకులు షబ్బీర్ అహ్మద్, వినోద్ వర్మ, డాక్టర్ అరిగె రామ్ ప్రసాద్, మస్తానయ్య, జనసేన గురివిగారి వాసు పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిని మరియు సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఇప్పుడు ఉన్న ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చిన నాయకులు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు ఆకుల చలపతి, రాజంపేట మండలం అధ్యక్షులు కోలాటం హరికృష్ణ, నందలూరు మండల అధ్యక్షులు భారతాల ప్రశాంత్, రాజంపేట టౌన్ అధికార ప్రతినిధి బాలసాయికృష్ణ, సంద్రపల్లి కృష్ణయ్య, బండ్ల నాగరాజు, వార్డ్ మెంబెర్ పోలి హరి, తిప్పాయపల్లి ప్రశాంత్, వెలకచర్ల హరిబాబు, మంటి వెంకటసుబ్బయ్య, పైడికొండ్ల సునీల్ గౌడ్, భత్యాల వినయ్, కోశానా నందవర్ధన్, కోనేటి శివప్రసాద్, భారతాల బాలాజీ, మహేష్ , శ్రీకాంత్, నాని, జ్ఞాని, కార్తీక్, శివ, ఉప్పులేటి సుధాకర్, నాగేష్, నరేష్, హరిబాబు, సాయి, వంశీ, పవన్, నరసింహులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్.డి.ఎ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టండి!



శతఘ్ని న్యూస్: నెల్లూరు: పొత్తు గెలవాలి, ప్రభుత్వం మారాలి అంటూ నెల్లూరుకి విచ్చేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారికి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారికి అడుగడుగునా స్వాగతించిన లక్షలాది అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అభినందనలు ధన్యవాదములు తెలిపారు. సోమవారం ఆయన మీడియా ముఖంగా మాట్లాడుతూ.. వ్యక్తిగత కారణాలతో దూరమైన నాయకులు ఎటెల్లినా మేమంతా మీ వెంటే అంటూ తెల్లటి జెండాపై జనసేన అనే ఆశయాలను స్పష్టంగా తెలిపే జనసేన జండా పట్టి మూడున్నర కిలోమీటర్ మద్దతు తెలిపిన జనసైనికులకు ప్రత్యేక అభినందనలు. పుట్టిన గడ్డకి ఏదైనా చేయాలని ప్రజలు అడగకుండానే ఎంతో అభివృద్ధిని సాధించి ఈ రోజున మరోసారి సేవ చేయడానికి ముందుకు వచ్చిన పొంగూరు నారాయణ గారిని గెలిపించండి. ప్రతి ఒక్కరిని పేరు పెట్టి పిలుస్తూ జనసేన ప్రజలకి కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా వారి మంచి చెడ్డలు చూసుకునే శ్రీధర్ అన్నని నెల్లూరు రూరల్ లో గెలిపించాలి. ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నా ప్రజలకు సేవలు చేయాలని సొంత ఖర్చుతో ఉచిత విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యాలు కల్పిస్తూ ఎన్నో సేవలు అందిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని ఎంపీగా గెలిపించాలి. విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని ప్రజల మధ్యలో వచ్చి మాట్లాడగలరా అనుకున్న వేమిరెడ్డి ప్రశాంతి గారు మండుటెండలో సైతం లెక్కచేయకుండా ప్రజా క్షేత్రం లో దూసుకుపోతూ ప్రత్యర్థుల మాటల తూటాలకు సరైన సమాధానం చెబుతూ దూసుకు వెళ్తున్నారు. అభివృద్ధి సాధించాలంటే ఎన్ డి ఏ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలు గుర్తు ఎరిగారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఓడిపోతుందని జిల్లా వ్యాప్తంగా ఎన్డీఏ పార్టీల్లోకి వలసలు వెళ్తున్నారు. రెండు సంవత్సరాలు కార్పొరేటర్ గా దేవాలయ ధర్మకర్తగా సేవలు అందించిన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ గారిని పార్టీలోకి సాధారణంగా కండువా కప్పి ఆహ్వానించారు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు. పాత కొత్త నాయకులతో ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపించుకుని జనసేన పార్టీని బలోపేతం చేస్తాం.

## వైసిపి ఏపీ అభివృద్ధిని తిరోగమనం పట్టించింది




శతఘ్ని న్యూస్: నెల్లూరు: ఏపీ అభివృద్ధిని సిఎం జగన్ మోహన్ రెడ్డి తిరోగమనం పట్టించారని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు విమర్శించారు. చిల్లకూరు మండలంలోని అన్నంబాక గ్రామంలో సోమవారం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుక పడిందని, జగన్ హయంలో అభివృద్ధి జరిగింది శూన్యమని, అవినీతి మాత్రం పెద్ద యెత్తున జరిగిందన్నారు. ఎన్డీఏ కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని జరగబోయే ఎన్నికల్లో వైసీపీని తరిమి కొట్టి ఎన్డీఏ కూటమి తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ రావుకు కమలం గుర్తుపై, ఎంఎల్ఏ అభ్యర్థి సునీల్ కుమార్ గారికి సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అలకుంట సుబ్రమణ్యం, టీడీపీ నాయకులు పొనక వేణుగోపాల్ రెడ్డి, శేషయ్య జనసేన నాయకులు సోమిసెట్టి మనోజ్ కుమార్, సుమన్, మధు, బాలాజీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 07 మే 2024







## ఎన్డీఏ కూటమి గెలుపుకు కృషి చేయండి వంపూరు గంగులయ్య

శతఘ్ని న్యూస్: పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో పాడేరు ఇన్చార్జ్ డా. వంపూరు గంగులయ్య నియోజకవర్గంలో వివిధ మండల అధ్యక్షులకు, ముఖ్యనాయకులకు సూచనలు చేస్తూ ఉమ్మడి ఎన్డీఏ అభ్యర్థి గెలుపు కొరకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, మనమేమి కొత్తగా ప్రభావితం చేయాల్సిన పనిలేదని, కేవలం మనం నిర్మాణం చేసుకున్న ఓటు బ్యాంకు శాతం సద్వినియోగం చేసుకుంటే చాలని, తెదేపా పార్టీ కార్యకర్తలు, నాయకులకు సహజంగా ఉన్న ఓటు శాతంతో సులభంగానే ఉమ్మడి అభ్యర్థి విజయం సాధిస్తారని అందుకుగల పలు కీలకాంశలపై ఎలా వ్యూహాత్మకంగా వెళ్లాలో వివరిస్తూ గ్రామస్థాయిలో జనసైనికులకు వారి కుటుంబ సభ్యులకు ఏ విదంగా భాగస్వామ్యం చెయ్యాలో వివరించారు. మరియు తదితర ముఖ్య మైన అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళి కృష్ణ, సీసాలి భూపాల్, జి.మాడుగుల నాయకులు మసాడి సింహాచలం, తాంగుల రమేష్, చింతపల్లి మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు, గూడెం మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, అనిల్ కుమార్, చిన్ని రాజుబాబు, సుబ్బారావు, రవికుమార్, శ్రీను, పాంగి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## చందర్లపాడు మండలంలో ఎన్డీఏ ఉమ్మడి ప్రచారంలో పాల్గొన్న శ్రీమతి తంబళ్ళపల్లి



శతఘ్ని న్యూస్: నందిగామ నియోజకవర్గం: చందర్లపాడు మండలం, బ్రహ్మ పట్ల పాల్మెం, కాంద్రపాడు, కోనాయ పాలెం, గ్రామాల జనసేన పార్టీ ముఖ్య నాయకులతో అలాగే కార్యకర్తలతో జనసైనికులతో, వీరమహిళలతో మరియు టీడీపి నాయకులతో కార్యకర్తలతో కలిసి నందిగామ నియోజకవర్గం ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి, అక్కడనుండి నందిగామ మండలంలోని అడవిరాములపాడు గ్రామాన్ని పర్యటించి డోర్ టు డోర్ ఎలక్షన్ క్యాంపెయిన్ చేయడం జరిగింది. అడవి రావులపాడు లోని జనసేన నాయకులతో జనసేనకులతో ఓటు ట్రాన్స్ఫర్ అయ్యే విధంగా చూడాలని అలాగే గ్రామాల్లో పోల్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని, అలాగే ఈవీఎం మిషన్ల గురించి ఈ.వి.ఎంలో ఫస్ట్ కేసినేని శివనాథ్ (చిన్ని) గారిది అలాగే తంగిరాల సౌమ్య గారిది కూడా మొదటి సంఖ్య నెం: 1 మీద ప్రెస్ చేసి గెలిపించాలని ప్రజలందరికీ అర్థమయ్యేలా తెలియజేయాలని తంబళ్ళపల్లి రమాదేవి అన్నారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ రానున్న ఎన్నికలు చాలా కీలకమైనవి అని, ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలందరికీ భవిష్యత్తు రాష్ట్ర అభివృద్ధి యువతకు ఉపాధి ఇలాంటి ఎన్నో అంశాలు ఎన్నికలతో ముడిపడి ఉందని, వైసిపి ప్రభుత్వం హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజలు అన్ని మర్చిపోకుండా వైసిపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని, అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం జరిగేలా ఎన్డీఏ కూటమి పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చందర్లపాడు నందిగామ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మరియు టిడిపి శ్రేణులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొనడం జరిగింది.

## పొత్తు ధర్మంలో భాగంగా టీడీపీ కి మద్దతుగా జనంలోకి జనసేన

శతఘ్ని న్యూస్: సింగనమల: అనంతపురం ఉమ్మడి ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ సింగనమల నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ఎన్నికల ప్రచారం సింగనమల మండలంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట ఓబులేసు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సింగనమల మండల పరిధిలోని నాయన పల్లి క్రాస్, పెరవలి, పోతురాజు కాలవ, చక్రాయిపేట, బండమీద పల్లి, శివపురం గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించి ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించమని ప్రజలను కోరడం జరిగింది. ప్రతి గ్రామంలోనూ ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ ఓటు వేసేది సైకిల్ గుర్తుపైనే అని ఎమ్మెల్యే ఎంపీ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేస్తామని అభ్యర్థిని గెలిపిస్తామని తెలియజేశారు. అనంతరం తోట ఓబులేసు మాట్లాడుతూ అనంతపురం ఉమ్మడి ఎంపీ మరియు సింగనమల నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిల గెలుపు కోసం మండల వ్యాప్తంగా మరియు నియోజకవర్గ వ్యాప్తంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వర్థం, నరసప్ప, తోట రామ్మోహన్, మధుశేఖర్, ప్రవీణ్, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమి ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన పాడేరు ప్రజానీకం

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతరామరాజు జిల్లా, జనసేన, బీజేపీ, టీడీపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి శ్రీమతి గిడ్డి ఈశ్వరి అరకు పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి కొత్తపల్లి గీత గారికి గెలుపుకి గ్రామ గ్రామాన గెలుపుకి బ్రహ్మరథం పట్టి గిడ్డి ఈశ్వరి గారికి, కొత్తపల్లి గీత గారికి జై అంటూ కధం తొక్కిన పాడేరు ప్రజానీకం.. జనసేన అరకు పార్లమెంట్ ఇంఛార్జ్ డా!! వంపూరు గంగులయ్య ఆదేశాల మేరకు పాడేరు నియోజకవర్గం, పరిధిలోని, తుంపాడ గ్రామం, గొర్రెలగొంది, గ్రామం, రాములపుట్టు, కిండంగి విలేజ్ లో పర్యటించిన జనసేన పార్టీ నాయకులు, ప్రజలకు అభివాదం చేస్తూ ఓటరు మహాశయులకు అతిపవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి అఖండ మెజరిటీతో గెలిపించాలని అభ్యర్థించిన పాడేరు జనసేన నాయకులు, అలాగే బీజేపీ జనసేన, టీడీపీ ఉమ్మడి పార్టీలు అధికారంలోకి వస్తె గిరిజనులకు ప్రత్యేక మంచినీటి సరఫరా సూపర్ సిక్ లాంటి పథకాలు అమలు జరుగుతాయి అని వివరించడం జరిగింది. ఈ ప్రచారంలో పాల్గొన్న పాడేరు జనసేన మండల ఉపాధ్యక్షులు సీసాలి. భూపాల్, కాకినాడ రూరల్ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ. హెచ్. అనిల్ కుమార్, జనసేన మండల నాయకులు, ముదిలి.సుబ్బారావు, టీడీపీ నాయకులు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 07 మే 2024







## కాలిపట్నం వెస్ట్ లో మన కోసం మన నాయకర్

శతఘ్ని న్యూస్: మొగల్తూరు టౌన్ మరియు కాలిపట్నం వెస్ట్ లో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు టిడిపి ఇంచార్జీ పొత్తూరి రామరాజు మాజీ మంత్రి వర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు రాష్ట్ర నిర్వాహణ కార్యదర్శి కొవ్వలి నాయుడు నాయకర్ గారి కుటుంబ సభ్యులు మరియు ఈ కార్యక్రమంలో జంపా ప్రసాద్, జంపా గజ్జెలు, జంప మల్లెష్, జంపా శ్రీనివాస్, బొల్లా చంటి, మాదిరెడ్డి బాలాజీ, గుబ్బల నాగరాజు, దూసనపూడి సత్యనారాయణ, పోతురెడ్డి కుమారి, మైలాబత్తుల రాంబాబు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## కావలి జనసేనలో చేరిన యువత




శతఘ్ని న్యూస్: కావలి రూరల్ మండలము, మార్కండేయపుర గ్రామ యువత సోమవారం కావలి నియోజకవర్గ కార్యాలయములో అళహరి సుధాకర్ ఆధ్వర్యములో సూరిపోగు రాజేష్, అగస్టిన్ చొరవతో, గుడిపల్లి వెంకయ్య అధ్యక్షతన పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ యువత పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు ఆకర్షితులై యువత కోసం వారి భవిష్యత్తు కోసం పెట్టిన పార్టీ కావున వీరు పార్టీలో చేరడం జరిగింది. అదే క్రమములో మనము మన ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డికి ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ఓటు వేసి గెలిపించుకోవాలసిన భాధ్యత మన మీద ఉందని తెలిపారు.

## పెద్ద కాపు విధి, చిన్న కాపు విధుల్లో ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, పాలకొండ పట్టణంలో పెద్ద కాపు విధి, చిన్న కాపు విధుల్లో కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి “నిమ్మక జయకృష్ణ” గారిని గెలిపించవలసిందిగా మహాకూటమి నేతలు ఓటర్ మహా మహాశయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు “గర్భాన సత్తిబాబు”, టీడీపీ నాయకురాలు జయకృష్ణ సోదరి శ్రీమతి నిమ్మక మాధురి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గంట సంతోష్, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు శ్రీమతి యోగిత గారు, జనసేన మిడితాన ప్రసాద్ జనసేన ఐటి కమిటీ వింగ్ సభ్యులు ఆరంగి హరి ప్రసాద్, జనసేన నాయకులు సతివాడ వెంకటరమణ, గులివేందల గౌరీ, దుప్పడ హరి, వాసు, చంద్ర శేఖర్, మరియు, స్థానిక, జనసేన నాయకులు బిజెపి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లె నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారం

శతఘ్ని న్యూస్: మదనపల్లె నియోజకవర్గంలో ఎస్ బి ఐ కాలనీ రామారావు కాలనీ సీటీమ్ రోడ్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తనయుడు అఖిలేష్ రెడ్డి మరియు మదనపల్లె టీడీపీ అబ్యర్థి షాజహాన్ బాషా తమ్ముడు జంషీర్, జనసేన ఉమ్మడి చిత్తూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, మాజీ కౌన్సిలర్ బాబ్జి, టీడీపీ సీనియర్ క్యాడర్ మరియు జనసైనికులు పాల్గొని ఉమ్మడి టీడీపీ బీజేపీ జనసేన అబ్యర్థి షాజహాన్ బాషాకి సైకిల్ గుర్తకు మరియు రాజంపేట పార్లమెంట్ అబ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీ కమలం పూవ్వుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలని చెప్పడం జరిగింది.



## నారా గిరీష్ ని కలిసిన ఏపీ శివయ్య



శతఘ్ని న్యూస్: ఐరాల మండలం, ఆదివారం నారా గిరీష్ ని చిత్తూరు ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య మర్యాదపూర్వకంగా కలిసారు. పూతలపట్టు నియోజకవర్గానికి విచ్చేసిన నారా గిరీష్ ని కలిసి నియోజకవర్గ ఉమ్మడి టిడిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కలికిరి మురళీమోహన్ విజయంపై పలు విషయాలు చర్చించారు. 14 నియోజకవర్గాల ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాలని నారా గిరీష్ కోరారు. చిత్తూరు ఉమ్మడి జిల్లా ఏపీ శివయ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిరంజీవి మెగా అభిమానులు, అందరూ కలిసికట్టుగా ఏకతాటిపై అన్ని నియోజకవర్గాలు గెలిపించేదానికి సాయి శక్తులు కృషి చేస్తున్నామని ఏపీ శివయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదరి, మధుసూదన్ రావు, కాకర్ల హేమాద్రి నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సతీష్, విక్రమ్, గణపతి నాయుడు, బాలాజీ నాయుడు, మండల అధ్యక్షుడు కే పురుషోత్తం ప్రధాన కార్యదర్శిలు వాసు రాయల్, తులసి బాబు, మండల ఉపాధ్యక్షుడు నవీన్, మండల కార్యదర్శి రెడ్డప్ప, మాజీ వార్డు సభ్యులు జి. చంద్రమౌళి, చెల్లె శివ, చెల్లె హరిప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.